ప్రతి ఇంటిలో పెద్ద కుమారుడిలా జగన్ : మంత్రి బొత్స

విశాలాంధ్ర - గంట్యాడ : ప్రతి ఇంటిలో పెద్ద కుమారుడిలా జగన్ ఉంటూ పేద మధ్యతరగతి ప్రజలను ఆదు కుంటున్నారని విద్యాశాఖ మాత్యులు బొత్స సత్యనారాయణ మంగళవారం అన్నారు. మండలంలోని స్థానిక కొటారబిల్లి జంక్షన్ లో పింఛన్ కానుక పథకం పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఇచ్చిన మాట ప్రకారం వితంతువులకు వృద్ధులకు, దివ్యాంగులకు పెన్షన్లు ఇస్తూ ఆదుకొంటున్నారని ఆయన అన్నారు. గతంలో పింఛన్ కావాలంటే జన్మభూమి కమిటీ సభ్యుల ఇంటికి కాళ్లు అరిగేలా తిరగాల్సి వచ్చేదని ప్రస్తుతం అర్హత ప్రామాణికంగా సచివాలయ కి వెళ్లి దరఖాస్తు చేసుకుంటే సంవత్సరంలో రెండుసార్లు పింఛన్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. రాజకీయాల్లో విలువలు ఉండాలని ఇచ్చిన ప్రతి హామీని 99 శాతం మూడు ఏళ్లలో పూర్తి చేసిన ఘనత ఒక జగనన్నకే సాధ్యమైందని గజపతినగరం శాసనసభ్యులు బొత్స అప్పల నరసయ్య అన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి కోసం 90 కోట్లు వెచ్చించి రహదారి నిర్మాణాలు చేపడుతున్నామని అన్నారు. ప్రతి పక్షాలు చెప్పే కల్లబొల్లి కబుర్లు నమ్మవద్దని రాష్ట్రం అభివృద్ధి చెందాలన పేదవాడు ధనవంతుడిగా మారాలన్న ఒక వైఎస్ఆర్ పార్టీ ప్రభుత్వానికే సాధ్యమని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీను వాసరావు అన్నారు. తమ దృష్టికి అనర్హులుగా వచ్చిన 4000 మంది పింఛన్దారులకు నోటీసులు ఇచ్చామని వాటిలో మూడు వేలు అర్హులుగా తేలాయని మిగిలిన పింఛన్లు కూడా పూర్తిస్థాయిలో విచారణ చేసి పునరుద్ధరిస్తామని ఎవరు భయపడాల్సిన పనిలేదని ప్రభుత్వ నిబంధనలకు కాకుండా పించను కనుక తీసుకుంటే వారికి నిలిపివేస్తామని కలెక్టర్ ఏ.సూర్యకుమారి తెలిపారు, తల్లిదండ్రులను చూసుకోవలసిన బాధ్యత పిల్లలగా మనపై ఉందని అందరూ వారి యొక్క తల్లిదండ్రులను చక్కగా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీసురేష్ బాబు, ఎంపీపీ హైమావతి, జడ్పిటిసి వర్రీ నరసింహమూర్తి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జైహింద్ కుమార్, ఏఎంసీ చైర్మన్ వేముల ముత్యాల నాయుడు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు ప్రభుత్వ శాఖల అధికారులు, పింఛన్ లబ్ధిదారులు, డ్వాక్రా సంఘ మహిళలు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ సేవలు నిరుపమానం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : వాసవి క్లబ్ చేస్తున్న సేవలు నిరుపమానమని నగర డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి అన్నారు. మంగళవారం నగరంలోని ఉల్లి వీధి ఆర్యవైశ్య భవనంలో జరిగిన వాసవి క్లబ్ 214%ూా% నూతన కమిటీ ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్లబ్బు ఖ్యాతిని మరింత ఇనుమడింప చేసే విధంగా కృషి చేయాలన్నారు. క్లబ్బు ద్వారా మరిన్ని ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టి స్ఫూర్తిదాయకంగా నిలవాలని అన్నారు. మహిళలకు కుట్టు శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు లభించే విధంగా చూడాలని అన్నారు. నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు ఆర్థిక ప్రోత్సాహకాలు కూడా ఇవ్వడం అభినందనీయమన్నారు. క్లబ్ ద్వారా సేవా కార్యక్రమాలు చేపడుతూ మానవత్వాన్ని చాటుకుంటున్నారని అన్నారు. క్లబ్బు జిల్లా గవర్నర్ ఆత్మకూరు సతీష్, వి జగన్ మోహన్ రావు, జిల్లా వైస్ గవర్నర్ ఆలవెల్లి వెంకట శేఖర్ తదితరులు మాట్లాడారు. నూతన క్లబ్ అధ్యక్షునిగా కందుల సంతోష్, కార్యదర్శిగా సముద్రాల నాగరాజు, కోశాధికారి గా ఏవీఎస్ కుమార్ , ఇతర నూతన క్లబ్ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి నీ క్లబ్ సభ్యులు సత్కరించారు.

అన్ని వర్గాల సంక్షేమ సారథి సీఎం జగన్ : ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర - బొబ్బిలి : రాష్ట్రంలో కుల మత రాజకీయ బేధాలు లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందని స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పల నాయుడు పేర్కొన్నారు. మంగళవారం కళాభారతి ఆడిటోరియంలో నిర్వహించిన నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు బొబ్బిలి పురపాలక సంఘం పరిధిలో నూతనంగా మంజూరైన పింఛన్లు ఆయన చేతులు మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంబంగి మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం 250 రూపాయలు చొప్పున ప్రతి సంవత్సరం ప్రభుత్వం పింఛను సొమ్ము పెంచుకుంటూ వస్తుందని ఈ క్రమంలో 2023 నూతన సంవత్సరం సందర్భంగా 2500 నుంచి 2750 రూపాయలు పెంచిన సామాజిక పింఛన్ తో పాటు నూతనంగా మంజూరైన పెన్షన్లు అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీ కృష్ణారావు, మండల పార్టీ అధ్యక్షులు శంబంగి వేణుగోపాలనాయుడు, మున్సిపల్ వైస్ చైర్మన్లు గోళగాన రమాదేవి, చెలికాని మురళీకృష్ణ, బుడా ప్రతినిధి ఇంటి గోపాలరావు, ఏఎంసి వైస్ చైర్మన్ తెంటు పార్వతి, మున్సిపల్ కమిషనర్ ఎస్ శ్రీనివాసరావు,వార్డు కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు,కోఆప్షన్ సభ్యులు వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విధి నిర్వహణపై మహిళా పోలీసులకు అవగాహన

విశాలాంధ్ర - తెర్లాం : మండల కేంద్రంలో తెర్లాం పోలీస్టేషన్ లో మంగళవారం బొబ్బిలి సిఐ ఎస్.తిరుమలరావు, అర్.రమేష్ నాయుడు కలిసి మహిళా పోలీసులకు గ్రామాల్లో విధులు ఎలా నిర్వహించాలి అని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ముందస్తు సంక్రాంతి పండగ సందర్భంగా గ్రామాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, దొంగలు సంచరించే ప్రమాదం ఉంటుంది కనుక ప్రజలు ఇంటి వద్ద నుండి బయటకు వెళ్ళేటప్పుడు పటిష్టంగా తాళాలు వేసుకోవాలని, అలాగే రైతుల దగ్గర ఈ సమయం లోనే పంటలు పండించుకుని పండగ ముందు అమ్ముకుని పిల్లలకు, అక్కచెల్లెళ్లుకు, చుట్టాలు బంధువులకు చెప్పుకునేందుకు, పండగ సందర్భంగా కొత్త బట్టలు తీసుకునే కర్చులు ఉంటాయి కనుక, పండించే పంట అమ్ముకుని డబ్బులు ఇంట్లో పెడతారు కనుక దొంగతనాలు జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమం లో మండలం లో వివిధ గ్రామాల మహిళా పోలీసులు పాల్గొన్నారు.

కలలను సాకారం చేసుకోవడాన్ని విద్యార్థులు నేర్చుకోవాలి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పరచుకొని నిర్విరామ కృషితో వాటిని సాకారం చేసుకోవాలని, జీవితంలో మంచి విషయాలను నేర్చుకోవడమే కాకుండా చెడు విషయాలను వదిలి వెయ్యడం కూడా అలవాటు చేసుకోవాలని సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ టి.వి. కట్టిమని తెలిపారు. యూనివర్సిటీ లో మంగళ వారం "రోడ్ టు సక్సెస్ కెరీర్ గైడెన్స్ అండ్ స్ట్రాటిజీస్ అనే అంశం పై విద్యార్థులకు అధ్యాపకులకు జరిగిన ఒక రోజు వర్కుషాపు అధ్యక్షునిగా విచ్చేసిన విసి ప్రొఫెసర్ కట్టిమని మాట్లాడుతూ మంచి దృక్పధాన్ని కలిగిఉండి అనుక్షణం దాని కొరకు ప్రయత్నం చేసి అవరోధాలను అధిగ మించినట్లైతే తప్పక విజేతాలౌతారని తెలిపారు. వర్క్ షాప్ రిసోర్స్ పర్సన్ గా విచ్చేసిన అమీన్ ఈ ముద సర్ సాబ్ మాట్లాడుతూ మంచి లక్ష్యాలను ఏర్పరచుకోవడం, సానుకూల దృక్పధం కలిగి ఉండడం, వ్యసనాలకు లోను కాకుండా ఉండడం, విజయం సాధించే వరకు సహనం కోల్పోకుండా ఉండడము నేర్చుకోవాలాని తెలిపారు. అధ్యాపకులతో మాట్లాడుతూ విద్యార్థులను మంచి మార్గం నడిపించడానికి వారికి స్ఫూర్తిని కల్గించడం వారి మనసును గెలుచుకొని వారి లో స్ఫూర్తి నింపి నప్పుడు తప్పక మంచి ఉపాధ్యాయునిగా పేరు సంపాదించు కొంటారని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ బొంతు కోటయ్య, డాక్టర్ పీ. ఎస్.లత, డాక్టర్ కుసుమ్ తదితర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలుకు అర్హతే ప్రామాణికం

పింఛన్ల వారోత్సవాల ప్రారంభ సభలో మంత్రి బొత్స సత్యనారాయణ

విశాలాంధ్ర - విజయనగరం : పేద వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల అమలుకు అర్హతే ప్రామాణికమని ఇందులో ఎలాంటి సందే హాలకు తావులేదని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పునరుద్ఘాటించారు. లంచాలకు తావులేకుండా, మధ్యవర్తిత్వంతో కూడిన సిఫార్సులు అవసరం లేకుండా పేదల సంక్షేమమే పరమావధిగా పారదర్శకతతో కూడిన పాలన అందిస్తున్నామని పేర్కొన్నారు. అర్హతల పునఃపరిశీలన నిమిత్తం జారీ చేసే నోటీసులపై కొంతమంది గిట్టని వారు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ.. వాటిని ఎవరూ నమ్మొద్దని మంత్రి హితవు పలికారు. రాష్ట్ర ప్రభుత్వం పింఛన్ల మొత్తాన్ని పెంచిన నేపథ్యంలో, కొత్తవారికి పింఛన్లు మంజూరు చేసిన క్రమంలో ఉద్దేశించిన పింఛన్ల వారోత్సవాలను కొటారుబిల్లి వేదికగా ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నోటీసుల జారీపై, అర్హతల నిర్ణయంపై కొంతమంది గిట్టని వారు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, దీన్ని ప్రజలు నమ్మొద్దని మంత్రి విజ్ఞప్తి చేశారు. పేదల సంక్షేమం, అభివృద్ధే ప్రధాన అజెండాగా రాష్ట్ర ముఖ్యమంత్రి పారదర్శకతతో కూడిన పాలన అందిస్తున్నారని గుర్తు చేశారు. నాడు ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో మూడు దఫాలు పింఛన్ల మొత్తాన్ని పెంచామని మంత్రి పేర్కొన్నారు. ఇప్పుడు రూ.2,750 ఉన్న పింఛను వచ్చే ఏడాది నాటికి అన్నమాట ప్రకారం రూ.3,000కి పెంచి తీరుతామని ఉద్ఘాటించారు. వైకాపా అధికారంలోకి వచ్చిన రోజు జిల్లాలో 2.28 లక్షల మంది లబ్ధిదారులు ఉండగా.. నేడు ఆ సంఖ్య 2.83 లక్షలకు చేరిందని పేర్కొన్నారు. గిట్టని వారు అంటున్నట్లు పింఛన్లు తొలగిస్తే.. ఈ సంఖ్య ఎలా పెరుగుతుందని మంత్రి ప్రశ్నించారు. మూడేళ్లలో 60 వేల మంది కొత్తవారికి వివిధ పథకాల ద్వారా ఆర్థిక ప్రయోజనాలు అందించామని పేర్కొన్నారు. గజపతినగరం నియోజకవర్గానికి సంబంధించి 34 వేల ఉంచి 41 వేలకు లబ్ధిదారుల సంఖ్య పెరిగిందని, గంట్యాడ మండలానికి వస్తే 8వేల నుంచి 11 వేలకు చేరారని వివరించారు. పథకాల అర్హతకు సంబంధించి పునఃపరిశీలన చేసే నిమిత్తం జిల్లాలో 4,000 మందికి నోటీసులు ఇస్తే 736 మంది సరైన ధ్రువపత్రాలను సమర్పించలేకపోయారని, మరొక 1,236 మంది తాలూక అర్హతలను పరిశీలించాల్సి ఉందని మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా చివరిగా పలువురి లబ్ధిదారులకు మంత్రి, ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, ఇతర ప్రముఖుల చేతుల మీదుగా పింఛన్లు అందజేశారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య, ఎమ్మెల్సీ సురేశ్ బాబు, జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి, డీఆర్డీఏ పీడీ కల్యాణ చక్రవర్తి, ఇతర అధికారులు, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, అధిక సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

చెత్త సంపద కేంద్రం నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర - వేపాడ : గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చెత్త సంపద కేంద్రాలు ఎంతగానో ఉపయోగ పడతాయని మండల పరిషత్ అధ్యక్షులు దొగ్గ సత్యవంతుడు (సతీష్) అన్నారు. మంగళవారం మండలంలోని అరిగిపాలెం పంచాయతీలో ఉపాధి హామీ నిధులతో చెత్త సంపద కేంద్రం నిర్మాణానికి , ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు నిరుజోగి వెంకటరావు సచివాలయ కన్వీనర్ దుల్ల సన్యాసిరావు, ఎంపీటీసీ తొండవరపు వెంకట రమణ, మాజీ ఎంపీటీసీ దుల్ల వెంకటరమణ,వైయస్సార్ సిపి నాయకులు నౌడు శ్రీను, భాస్కర్ రావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సాయి కూర్మనాథ్ పట్నాయక్,ఏపీఓ ఆర్. సన్యాసి నాయుడు, టెక్నికల్ అసిస్టెంట్ దేవకుమార్, పంచాయితీ కార్యదర్శి యశోద, రాంబాబు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలకు విశేష స్పందన

విశాలాంధ్ర - డెంకాడ : డెంకాడ టోన్ ఫిటినెస్ జిమ్ ఆధ్వర్యంలో మంగళ వారం నిర్వ హించిన క్రికెట్ పోటీల్లో నియోజక వర్గంలో ఉన్న నాలుగు మండలాలు నుండి సుమారు గా 40 జట్లు పాల్గొన్నాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంనకు ముఖ్య అధితిగా బడుకొండ అప్పల నాయుడు కుమారుడు మణిదీప్ నాయుడు, ప్రదీప్ నాయుడు, మండల వైస్సార్సీపీ సినీయర్ నాయకులు డెంకాడ సొసైటీ చైర్మన్ రొంగలి కనక సింహాచలం పాల్గొని పోటీలను ప్రారంభించారు. మొదటి బహుమతి 20,000, ద్వితీయ బహుమతి 10,000 మ్యాన్ ఆఫ్ ది సిరీస్ 6000, బెస్ట్ బ్యాట్స్ మాన్ కి 4000, బెస్ట్ బౌలర్ కి 4000 గాను బహుమతి లు ప్రకటించారు. ఈ కార్యక్రమం లో టోన్ ఫిటినెస్ ఎండి సూర్య, వాసు, నాని మరియు మాజీ ఎఎంసి డైరెక్టర్ గోపాలకృష్ణ, సూరిబాబు, సబ్బవరపు కన్నా నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

అర్హతే ప్రాతిపదికగా పింఛన్ల పంపిణీ : ఎమ్మెల్యే బడ్డుకొండ

విశాలాంధ్ర - భోగాపురం : అర్హతే ప్రాతిపదికగా ఎక్కడా వివక్షకు, అవినీతికి తావు లేకుండా సీఎం వైయస్ జగన్ పథకాలు అందిస్తున్నారని నెల్లిమర్ల నియోజకవర్గ శాసనసభ్యులు బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. పెరిగినటువంటి పాత ఫించనలు అలాగే నూతనంగా మంజూరు అయిన సుమారు 282 సామాజిక పెన్షన్లను పంపిణీ కార్యక్రమము మండల మండల పరిషత్ కార్యాలయం చేపట్టారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ నెల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 2 లక్షల 31 వేల 989 మందికి ప్రభుత్వం కొత్తగా పింఛన్లు మంజూరు చేసింది. వైఎస్సార్ ప్రభుత్వం వచ్చి మూడున్నర సంవత్సరాలులో అవ్వ తాతలకు, అక్క చెల్లెమ్మలకు, వృద్ధాప్య ఒంటరి మహిళలకు ఆర్థిక భరోసా వై ఎస్ జగన్ చేకూర్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల స్పెషల్ ఆఫీసర్ పద్మావతి, ఎంపిడిఒ బంగారయ్య, వైసిపి కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి, వైస్. ఎం.పి.పి.లు రావాడ బాబు, వడాల సత్యవతి,రాష్ట్ర హౌసింగ్ డెరెక్టర్ ఉప్పాడ శివారెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు వడాల శ్రీనువసరావు , సుందర హరీష్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు ధాన్యం రవాణా, గోనె సంచులను ఏర్పాటు చేసుకోవాలి

విశాలాంధ్ర - జామి : రైతులు తమ ధాన్యంను రవాణా చేసేందుకు, గోనెసంచులను ఏర్పాటు చేసుకుంటే ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా త్వరగా తీసుకోవడానికి అవకాశం ఉంటుందని జిల్లా వ్యవసా యాధికారి త్రినాథ స్వామి తెలిపారు. మంగళవారం మండలంలో ఆయన పర్యటించి ధాన్యం కొనుగోలు పరిస్థితిపై వివరాలడిగి తెలుసుకున్నారు. ఈ సంక్రాంతి లోపు 80శాతం ధాన్యం తరలింపు పూర్తి కావాలని, కొనుగోలు ప్రక్రిను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. రైతుల రవాణా, గోనె సంచుల ఖర్చును నేరుగా రైతుల ఖాతాలకే చెల్లించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పలు పొలాలలో వరి తరువాగ పొలాల్లో పండిస్తున్న అపరాల పంటలను ఆయన పరిశీలించారు. అపరాల పంటలకు మద్దతు ధరను ప్రభుత్వం పెంచడం జరిగిందని, మెలుకవలు పాటించి సాగు చేస్తే అధిక దిగుబడి సాదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి పి. కిరణ్‌కుమార్, ఎఎవో స్వాతి పాల్గొన్నారు.

వైసీపీ గిరిజన పక్షపాత ప్రభుత్వం : ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర- పార్వతీపురం రూరల్ : ప్రతీ గిరిజన గ్రామాన్ని అభివృద్ధి పదలంలో నడిపించడంతో పాటుగా గిరిపుత్రుల గడప గడపకు ప్రభుత్వ సంక్షేమ సహాయంను చేరవెస్తున్న గిరిజన పక్షపాత ప్రభుత్వం మనది అని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. మంగళవారం మండలం, డీకే పట్నం సచివాలయం ఆడారు పంచాయతీ పరిధిలో గల గుడారువలస గ్రామంలో ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో చేపట్టి అడారు, గెదగుమ్మివలస గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాలను నిర్వహించారు. గడవ గడపకు వెళ్లి గిరిజన ప్రజలను కలుసుకుని వారికి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకుని సమస్యలు ఏమైనా అంటే వాటిని అక్కడికక్కడే పరిష్కరించడంలో పాటు పెద్ద సమస్యలు అయితే అధికారులచే నమోదు చేయించి వాటిని పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాలని వారికి ఆదేశించడంతో పాటు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళడం జరిగింది. అందరికీ మేలు చేస్తున్న సీఎం వైయస్ జగన్ ని మళ్లీ సీఎం గా గెలిపించుకోవాలని కోరుతూ మీరంతా వచ్చే 2024 ఎన్నికల్లో దీవించాలి అని పిలుపు ఇచ్చారు. గిరిజనలు అంతా గడవ గడపనా ఎమ్మెల్యే ని ఆప్యాయంగా ఆహ్వానించి ఎమ్మెల్యే ని, సీఎం వైఎస్ జగన్ ని మనసారా దీవించి ఆశీర్వదించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మండల జెడ్పీటీసీ బలగ రేవతమ్మ, ఎంపీపీ మజ్జి శోభారాణి, వైస్ ఎంపీపీ సిద్ద జగన్నాథ రావు, ఏఎంసి చైర్ పర్సన్ ఏం బాగ్యశ్రీ, మండల పార్టీ అధ్యక్షులు బోమ్మి రమేష్, ఆత్మ చైర్మన్ వై తిరుపతిరావు, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు బడే రామారావు, బి రవి కుమార్, జక్కు ప్రవీణ్ కుమార్, జీ శంకర్రావు, ఎస్ శ్రీరాములు, బి శ్రీరంజన్, వై వెంకటరమన, ఎస్ శ్రీరాములు నాయుడు, వైసీపీ సీనియర్ నాయకులు ఏం సత్యం నాయుడు, బలగ నాగేశ్వరరావు, బి కృష్ణమూర్తి, వి గురురాజు, ఏం విశ్వనాథం, బి రామకృష్ణ, వై ప్రతాప్, ఎస్ రాజారావు, సిహెచ్ శివాజీ, కే సత్యన్నారాయణ, టి రవికుమార్, బి త్రినాథ, స్కూల్ కమిటీ చైర్మన్ వి శ్రీనివాసరావు, ఏ రామకృష్ణ, ఉదయాన సంకుంతలమ్మ, ఎక్స్ సర్పంచ్ మహాపాత్రు రాజులమ్మ, గణేష్, మజ్జి కృష్ణ, సుందరరావు, సన్యాసి నాయుడు, లచ్చయ్య, మండల అధికారులు ఎంపిడిఓ, ఏంఆర్ఓ, ఏఓ, ఏపిఓ, ఏపిఏం, వ్యవసాయ అధికారి, హౌసింగ్ ఏఈ, ఎలక్ట్రికల్ ఏఈ, ఇతర అధికారులు, స్టేట్ డైరెక్టర్లు, కార్యకర్తలు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఓటరు జాబితా త్వరగా పరిశీలన చేయాలి

విశాలాంధ్ర - కొమరాడ : మండలంలో ఉన్న ఓటర్లు జాబితాను త్వరగా పరిశీల పూర్తి చేయాలని మండల తహసిల్దార్ సిహెచ్ రాధాకృష్ణ అన్నారు. మంగళవారం తహసిల్దార్ కార్యాలయం వద్ద బిఎల్వోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలో ఇప్పటికే బీఎల్ వాళ్లు ఇంటింటికి వెళ్లి సర్వే పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. సర్వే సంబంధించిన నివేదికలు బిఎల్ఓ లను విడతల వారీగా అడిగి తెలుసు కున్నారు. మండలంలో గల 60 బూతులకు సంబంధించి బిఎల్ వరకు పలు సూచన సలహాలు చేశారు. ఇప్పటివరకు మండలంలో వాటర్ గా ఉన్నవారు మృతి చెందిన వారిని గుర్తించి తొలగింపుకు చర్యలు చేపడు తున్నట్లు తెలిపారు. బిఎల్వోలు శ్రద్ధగా పనిచేస్తూ జాబితాను ఎప్పటికప్పుడు పరివేక్షించాల్సిన బాధ్యత ఉందన్నారు మండలంలో 60 బూతు లుల కేంద్ర లో 18 డెత్లు ఇప్పటికీ వరుకు వచ్చాయని తెలిపారు. గ్రామాల్లో డెత్ లు ఉంటే తప్పనిసరిగా గ్రామసభల నిర్వహించి మరణించిన వ్యక్తిని ఓటు హక్కు తొలగించాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్ ఐ శ్రీనివాస రావు ఎన్నికల కంప్యూటర్ ఆపరేటర్ పాండు రంగ, బి యల్ ఒలు పాల్గొన్నారు.

జనాధారణ చూసి ఓర్వలేక రోడ్ షోలు రద్దు : మాజీ ఎమ్మెల్సీ జగదీష్

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు వస్తున్న జనాధరణ చూసి ఓర్వలేక రోడ్షోలు ర్యాలీలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రద్దు చేయడం కొత్త ఆంక్షలు తీసుకొస్తున్నారని ఇది దుర్మార్గమని మాజీ ఎమ్మెల్సీ టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి జగదీష్ అన్నారు. మంగళవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రోడ్ షో లేని బ్యాన్చేయటం దురదృష్టకరమైన కటింగ్ ఏదైనా సంఘటన జరిగితే అది పునరావతం కాకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందన్నారు. రోడ్డుమీద యాక్సిడెంట్ అవుతుందని నటననే కలుద్దామా లేకపోతే బస్సు యాక్సిడెంట్ అయింది అంట ఇవాళ చంద్రబాబు నాయుడు ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి ఆయన సభలో బ్రహ్మాండంగా విజయవంతం వద్ద ఉంటే ఒక వైపు ముఖ్యమంత్రి సభ నుంచి వెళ్లిపోతా ఉంటే ఏదో ఒకలాగా ఈ ఇన్సిడెంట్ తీసుకొని రోడ్ సభను రద్దు చేయడం అనేది చాలా దురదృష్టకరం రాజ్యాంగ పరంగా కూడా సరైంద కాదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కూడా తెలుగుదేశం పార్టీ శ్రేణులు రోడ్డుమీద కు వస్తే అరెస్టు చేస్తారు అంతే కదా దానికి భయపడేది లేదు కానీ ఇది రాజ్యాంగపరమైన హక్కు ఫ్రీడమ్ ఆఫ్ఎక్స్ప్రెషన్ విలీనమైతే వర్షిప్ ఈ నాలుగు కూడా ప్రాథమిక హక్కును రాజ్యాంగం ప్రజలకు వచ్చిందన్నారు మన ప్రజాస్వామ్యంలో మంత్రి నియంత కానీ వీళ్ళు రాజ్యాంగ పరిధిలోనే ప్రభుత్వం ఉంటుందన్నారు. ఏదైతే ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంటరీ ఉపాధ్యక్షులు గొట్టాపు వెంకట్ నాయుడు మండల పట్టణ అధ్యక్షులు డి మోహన్ రావు జి రవికుమార్ కౌన్సిలర్ బడే గౌరి యుడు మాజీ మండల పార్టీ అధ్యక్షులు గొంగాడ రామ్మూర్తి పట్టణ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు మరిసర్ల కార్తీక్ తాళ్ల బురిడీ మాజీ సర్పంచ్ బేత లక్ష్మణరావు సీనియర్ నాయకులు శ్రీనివాసరావు 16 వార్డ్ టిడిపి నాయకులు బంకపల్లి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

అర్హత గలిగిన ప్రతీ గడపకీ సంక్షేమ పథకాలు మంజూరు

ఎమ్మెల్యే పుష్పశ్రీవాణీ

విశాలాంధ్ర - కురుపాం : రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలు ప్రకారం అర్హులైన ప్రతీ ఒక్కరుకీ సంక్షేమ పథకాలు మంజూరు చేయటం జరిగిందనీ కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణీ అన్నారు. మంగళవారం మండలం లోని ఏగులవాడ పంచాయతీలో ఇప్పల గుడ్డీ, పోరండంగూడ, బొత్తిలిలలో గడపగడపకీ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు మంజూరు ద్వారా జరిగిన లబ్ధి గుర్తు చేశారు. అలాగే అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందకుంటే ధరఖాస్తులు గ్రామ సచివాలయంలో చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు ద్వారా చేకూర్చిన లబ్ధి వివరాలు తో కూడిన కరపత్రాలు లబ్ధిదారులకు అందజేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మేలు గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ జి.సుజాత, మాజీ జడ్పీటీసీ అంధవరపు. కోటేశ్వరరావు, మండల కన్వీనర్ గౌరీశంకర్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రాల సందర్శన

విశాలాంధ్ర - బెలగాం : బలిజిపేట మండలం బలిజిపేట, అరసాడ గ్రామాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మంగళవారం నిర్వహించిన ఆశా డే కార్యక్రమాన్ని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు సందర్శించి అన్ని ఆరోగ్య కార్యక్రమాలపై ప్రగతి నివేదికల వారీగా పరిశీలించి తగు సూచనలు చేశారు. ముఖ్యంగా హైరిస్క్ గర్భిణీల పూర్తి స్థాయి ఆరోగ్య తనిఖీలు, పర్యవేక్షణ చేసి ఆ వివరాల నివేదికలను విధిగా నమోదు చేయాలని, ప్రసవ సమయానికి వారం రోజులు ముందుగానే సంబంధిత రిఫరల్ యూనిట్ లో హైరిస్క్ గర్భిణీలను అడ్మిట్ చేయాలని సూచించారు. అదేవిధంగా గర్భిణీ, శిశు ఆరోగ్యాల దృష్ట్యా వైద్య ఆరోగ్య శాఖ కొత్తగా ప్రవేశ పెట్టిన కిల్కార్ (పిలుపు) వాయిస్ ద్వారా ఆరోగ్య సందేశాలను వివరిస్తుందని తెలిపారు. అదేవిధంగా ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా అన్ని ఆరోగ్య సేవలు గ్రామాల్లో పూర్తిస్థాయిలో అందేలా చూడాలని, చిన్నారుల టీకా కార్యక్రమం షెడ్యూల్ ప్రకారం నిర్వహించి పోర్టల్ లో నమోదు పూర్తిగా జరగాలని సూచించారు. టీనేజీ వివాహాలపై అవగాహన కల్పించి తద్వారా వచ్చే శారీరక, మానసిక ఆరోగ్య సమస్యలను వివరించాలని తెలిపారు. శాన్స్ సర్వే, లెప్రసీ సర్వే, ఎన్.సి.డి సర్వే, ఈ ఆశా యాప్ లపై వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ మహిపాల్, డాక్టర్ నాని విశ్వనాథ్, డాక్టర్ కిరణ్మయి, సూపర్ వైజర్లు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం

రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇన్చార్జ్ బొబ్బిలి చిరంజీవులు అన్నారు. మంగళవారం మండలంలోని బంధలుప్పి చుక్క వానివలస నిమ్మ వాని వలస గ్రామంలో ఇదేం ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ జీ ఎమ్మెల్యే చిరంజీవులు మాట్లాడుతూ ప్రజా సమస్యలను ప్రభుత్వం గాలికి వదిలేసిందని అన్నారు. కక్షపూరిత పరిపాలన సాగిస్తున్నారని ప్రతిపక్షాలకు కనీసం మాట్లాడే హక్కును కూడా హరించారని ఆరోపించారు. అరెస్టులతో ఎవరు భయపడేది లేదని లేనిపోని కేసులను పెట్టడమే ప్రభుత్వం కృతనిత్యం పెట్టుకుందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ఇటువంటి ప్రణాళికలను కూడా రూపొందించ లేకపోయిందని అన్నారు గ్రామాల్లో పట్టణాల్లో అభివృద్ధి పనులు ఎక్కడ జాడ కనిపించలేదని అన్నారు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో వ్యక్తిగత సామాజిక రుణాలను అందజేసి అభివృద్ధికి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతగానో పాటుపడ్డారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అరకు పార్లమెంటరీ ఉపాధ్యక్షులు గొట్టాపు వెంకట్ నాయుడు మాజీ మండల పార్టీ అధ్యక్షులు నల్ల నారాయణరావు అరకు పార్లమెంటరీ తెలుగు యువత ఉపాధ్యక్షులు రవిశంకర్ టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు జాగాన ధనంజ రావు, అరకు పార్లమెంటరీ సాంస్కృతి విభాగాల అధ్యక్షులు ఎం అప్పలనాయుడు పెద్ద బండపల్లి మాజీ సర్పంచ్ ఏంట్రాపు చిన్నరామినాయుడు పుత్తూరు గ్రామ టీడీపీ నాయకులు ఉదయ్ అభిమానులు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



విశాలాంధ్ర - పార్వతీపురం : మన్యం జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు జిల్లా పోలీస్ కార్యాలయం నందు సిబ్బందితో కలిసి 'నూతన సంవత్సరం- 2023 కేకునుకోసి సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సిబ్బందితో మాట్లడుతూ ఆరోగ్యం, కుటుంబంపట్ల శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మన్యం జిల్లా అదనపు ఎస్పీ, దిశాడీస్పీ, పార్వతీపురం డీస్పీ, ఏఆర్ డిఎస్పీ, పాలకొండడీస్పీతో పాటు ఎస్బిసీఐ, ఎస్ఈబి సీఐ, డీసీఆర్బీ సీఐ, ఏఆర్ ఆర్ఐలు, పార్వతీపురం, సాలూరు, చినమేరంగి, పాలకొండ, కోటియా ఎల్విణపేట సిఐలు, పార్వతీపురం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు సకాలంలో డబ్బులు అందజేయాలి

విశాలాంధ్ర - పార్వతీపురం/ పార్వతీపురం టౌన్ : ఖరీఫ్ వరిధాన్యం సేకరణ త్వరగా పూర్తిచేసి, రైతులకు సకాలంలో డబ్బులు యిప్పించే భాద్యత అధికారులదేనని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ తెలిపారు. మంగళవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ వెరీహన్ రెడ్డి ధాన్యం సేకరణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని, రైతుభరోసా కేంద్రాల స్థాయిలో డేటా సేకరిస్తున్నారని, కావున ధాన్యం సేకరణ ప్రక్రియలో నిర్లక్ష్యం వహించకూడదని తెలిపారు. జిల్లాలో ధాన్యం సేకరణ సుమారు 60శాతం పూర్తి చేయడం జరిగిందని, లక్షా తొంబది ఒక్కవేల మెట్రిక్ టన్నులు లక్ష్యం కాగా లక్షాపద్నాలుగువేల మెట్రిక్ టన్నులు సేకరించడం జరిగిందన్నారు. ధాన్యం సేకరణ ప్రక్రియ వేగవంతంచేసి లక్ష్యాన్ని పూర్తిచేయాలన్నారు. రైతులకు సకాలంలో డబ్బులు చెల్లింపులు జరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఆ భాద్యత అధికారులదేనని తెలిపారు. మిల్లర్ల దగ్గర ఎక్నాలడ్జెంటు వెంటనే జనరేట్ చేయాలని, ఆలస్యమైతే రైతులకు డబ్బులు జమచేయడం కూడా ఆలస్యమవుతుందని, దానివలన రైతులు యిబ్బందులు పడతారని, ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందన్నారు.ధాన్యం సేకరించకుండానే ట్రక్ షీట్స్ జనరేట్ చేస్తున్నారని అటువంటి సిబ్బందిపై అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం.డి.నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి రాబర్ట్ పాల్, జిల్లా ఉద్యాన అధికారి కె.వి.ఎస్.ఎన్ రెడ్డి, జిల్లా మత్స్య శాఖ అధికారి వేమూరి తిరుపతయ్య, జిల్లా సరఫరా అధికారి కె.వి.ఎల్.ఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

బుధవారం 4, జనవరి 2023

గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలి : ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు మంగళవారం మండలంలోని పెదబొండపల్లి మేజర్ పంచాయతీలో గ్రామ సచివాలయం ఆవరణంలో సర్పంచ్ సవరాపు తవుడమ్మ అధ్యక్షతన ఎంపీటీసీ, గ్రామ పంచాయతీ కార్యదర్శి వార్డు సభ్యులు, ప్రజలు నిర్వహించిన గ్రామ సభలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే జోగారావు పాల్గొని గ్రామ అభివృద్ధి, ప్రణాళికా అంశాలపై వారికి పూర్తి స్థాయి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మండల వైస్ ఎంపీపీ సిద్ధ జగన్నాథరావు, పిఎసియేస్ చైర్మన్ జీ.దామోదర్, వైసీపీ సీనియర్ నాయకులు సవరాపు రాజారావు, చందాన శివాజీకుమార్, యంద్రాపు శ్రీరామ్, వంగపండు కృష్ణ మూర్తి, బి.సింహాచలం, స్కూల్ కమిటీ చైర్మన్ పప్పల శ్రీనివాసరావు, వి.గురురాజు, జే.చిన్నం నాయుడు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

భోగాపురం వైసీపీలో ముసలం

విశాలాంధ్ర - భోగాపురం : వైయస్సార్ పార్టీకి సంబంధించి తమకు తెలియకుండానే నిర్ణయాలు తీసుకుంటున్నారని, పార్టీలో తమకు గుర్తింపు ఇవ్వడం లేదని ఒక వర్గం భోగాపురం వైసిపి నాయకులు చర్చించుకొంటున్నారు. పార్టీ కోసం అందరితో కలిసి పనిచేస్తాం. కానీ పార్టీలో తగినంత గుర్తింపు ఇవ్వకపోతే సహించేది లేదని భోగాపురం వైసిపి నాయకులు సోమవారం జరిగిన సమావేశంలో చర్చించుకున్నట్లు సమాచారం. తమను సంప్రదించకుండానే భోగాపురంలో సచివాలయ కన్వీనర్లను నియమించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మొదటినుంచి పార్టీకి సంబంధించిన ఏ విషయం తెలియపరచడం లేదని దీనిపై తెగే వరకు లాగడానికి సిద్ధంగా ఉన్నట్టు చర్చించినట్లు కొందరు కార్యకర్తలు తెలిపారు. అందుకే మంగళవారం ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు ఆధ్వర్యంలో భోగాపురం లో జరిగిన కొత్త పింఛన్ల పంపిణీ సమావేశానికి వీరంతా గైరహాజరయ్యారని వైసిపి కార్యకర్తలు అంటున్నారు. ఇప్పటికే మండలంలో ఒక వైపు టిడిపి మరోవైపు జనసేన, స్పీడ్ గా ప్రచారాన్ని చేస్తు న్నారని, ఎయిర్పోర్ట్ భూముల పరిహారంలో కోట్లాది రూపాయలు చేతులు మారాయన్న ఆరోపణలు వైసీపీ నాయకుల మీద ఉండడంతో మొన్న జరిగిన ఎంపిపి ఎన్నికలలో రాష్ట్రమంతా వైసిపి హవా నడుస్తుండగా మండలంలో వైసిపి చావు తప్పి కన్ను సొట్టపడి పార్టీ బతికిందని, ఈ విషయంపై ఎమ్మెల్యే బడ్డుకొండ ఎలా స్పందిస్తారో చూడాలని కార్యకర్తలు అంటున్నారు.

మండల పంచాయతీ కార్యదర్శుల నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని 35గ్రామపంచాయతీల కార్యదర్శులు మంగళవారం నాడు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కార్యదర్శుల సంఘం అధ్యక్షుడుగా నిడగల్లు పంచాయతీ కార్యదర్శి పెంట. తిరుపతిరావు, వైస్ ప్రెసిడెంటుగా కొత్త వలస పంచాయితీ సెక్రటరీ టి. గౌతమి, ప్రధాన కార్యదర్శిగా చెల్లంనాయుడు వలస కార్యదర్శి పీటర్ పాల్, జాయింట్ సెక్రటరీగా కృష్ణరాయపురం కార్యదర్శి జి శ్రీనివాసరావు, కోశాదికారిగా చినబోగిలి కార్యదర్శి బి.మనోహర్, గౌరవ అధ్యక్షులుగా పెదబోగిలి మేజర్ పంచాయతీ ఈఓ జి.వెంకటరావులను కార్యదర్శులంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొత్త కార్యవర్గాన్ని ఎంపిడిఓ కృష్ణ మహేష్ రెడ్డి, మండల పంచాయతీ విస్తరణఅధికారి వర్మ, ఎంపిపి బలగ శ్రీరాములు నాయుడు, జెడ్పీటీసీ బాబ్జి, మండల పార్టీ అధ్యక్షుడు బొంగు చిట్టిరాజు, మిగిలిన పంచాయతీ కార్యదర్శులు,సర్పంచులు, సచివాలయాలసిబ్బంది, వాలంటీర్లు అభినందించారు.

జాతీయ లోక్అదాలత్పై సమీక్ష

విశాలాంధ్ర - కురుపాం : జాతీయ లోక్ అదాలత్ ఫిబ్రవరి 11 అత్యధిక కేసులు పరిష్కారం జరిగేలా పోలీసు అధికారులు సిద్ధం కావాలని కురుపాం ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఈ.ఆంజనేయులు సూచించారు. మంగళవారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహణ పై కురుపాం కోర్ట్ పరిదిలో పోలీసు అధికారులు తో సమీక్ష నిర్వహించారు. కేసులు రాజీ చేసి పరష్కారం చేసే విధంగా ఇప్పటి నుంచే సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో ఎల్విన్పేట సిఐ సత్యనారాయణ ,ఎస్ ఐ లు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ గాయాలు

విశాలాంధ్ర - బెలగాం : రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ గాయాలైన సంఘటన మంగళవారం సాయంత్రం జరిగింది. పార్వతీపురం జిల్లా ఆసుపత్రి ఔట్ పోస్టు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పార్వతీపురం మండలం వెంకంపేట పంచాయతీ వసుంధరా నగర్ కాలనీలో నివాసం ఉంటున్న తోయక సింహాచలం గుంజరాడ గ్రామం యుపి స్కూల్లో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నాడు. మంగళవారం స్కూలుకు వెళ్లి తిరిగి సాయంత్రం ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి ఆటోలో ఇంటికి వస్తూ మెయిన్ రోడ్డు నుండి వసుంధరా నగర్ వైపు రోడ్డు దాటుతుండగా నర్సిపురం గ్రామానికి చెందిన ధర్మాన చరణ్ తేజ్ నర్సిపురం వైపు నుండి పార్వతీపురం మోటార్ సైకిల్ పై వస్తూ ఢీ కొట్టాడు. ఈసంఘటనలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. స్పందించిన స్థానికులు వెంటనే 108 ద్వారా పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందించారు. ఔట్ పోస్టు పోలీసులు వివరాలు నమోదు చేసారు.

ధాన్యం తరలింపునకు వాహనాలను ప్రభుత్వం సరఫరా చేయాలి



విశాలాంధ్ర - పాలకొండ : రైతులు తమ ధాన్యం తరలింపుకు కావలసిన వాహనాలను ప్రభుత్వం సరఫరా చేయాలని పాలకొండలో ఆర్డీవో కార్యాలయంలో సబ్ కలెక్టర్ నూరుల్ కమల్ను ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు తో కూడిన ప్రతినిధి బృందం కలసి విజ్ఞాపన పత్రం మంగళవారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లాల రైస్ మిల్లర్లకు ధాన్యం తరలింపు చర్య వల్ల పాలకొండ, వీర ఘట్టం మండల రైతులకు ప్రభుత్వం మద్దతు ధర అందటంలో ఎంతో ఉపయోగపడుతుందని ధాన్యం రవాణాకు కావలసిన వాహనాలను ప్రభుత్వం సమకూర్చాలని విజ్ఞప్తి చేశారు. ధాన్యాన్ని లైన్ కి ఇవ్వటం ద్వారా మేలు జరుగుతుంటే కొంతమంది దళారులు రైతులలో లేనిపోని అపోహలు సృష్టించి రైతుల నుంచి కారు చౌకగా ధాన్యం కొనుగోలు చేసి తిరిగి అదే రైతు పేరుతో లైన్ కిస్తూ లబ్ధి పొందుతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. ఈ మోసాన్ని, దోపిడీని రైతులు గ్రహించి ప్రభుత్వ మద్ద ధరను పొందడానికి రైతు సంఘంతో కలిసి రావాలని సంఘం జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు కోరారు. వాతావరణంలో వస్తున్న మార్పులను ఆశ్ర చేసుకొని స్థానిక మిల్లర్లు దళారులు ఒక్కటై క్వింటాకు ఐదు కేజీలు ధాన్యం, అన్లోడింగ్ చార్జి పేరుతో బస్తాకు పది రూపాయలు తీసుకోవటం, ఇదే సమయంలో ట్రాక్టర్లు, వ్యాన్ ల రవాణా చార్జీలు పెరిగి రైతు పై భారం పడడం వంటి అంశాలు సబ్ కలెక్టర్ వారి దృష్టికి తేవడం జరిగిందన్నారు. రైతులెవరూ దళారులను ఆశ్రయించి మోసపోవద్దని కోరారు. సబ్ కలెక్టర్ని కలిసిన వారిలో రైతు సంఘం నాయకులు గురుబిల్లి అప్పలనాయుడు, బివి రమణ, పిట్ట రమణ ఉన్నారు.

యువత డ్రగ్స్‌ను వదులుకో.. భవితను మలుచుకో

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇన్చార్జి ప్రిన్సిపల్ ఎం. రమేష్ కుమార్ అధ్యక్షతన కళాశాల ఇంక్లూజివ్ క్లబ్, ఎన్సీసీ, ఎన్.ఎస్.ఎస్ వారి ఆధ్వర్యంలో స్పెషల్ ఎన్ ఫోర్స్ మెంట్ బ్యూరో వారు సంయుక్తంగా జరిపిన కార్యక్రమంలో భాగంగా డ్రగ్స్ రహిత ఆంధ్ర ప్రదేశ్ ను నిర్మిద్దాం అనే ఉద్దేశంతో కళాశాలలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ మాట్లాడుతూ యువత మేలుకో, భవితను మలుచుకో, డ్రగ్స్ ని వదులుకో అనే నినాదంతో డ్రగ్స్ రహిత సమాజాన్ని, డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ ని నిర్మించాలని యువతను ఉద్దేశించి మాట్లాడారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సి.ఐ ధర్మరావు మాట్లాడుతూ యువత డ్రగ్స్ అయిన హెరాయిన్, కోకయిన్, గంజాయి మొదలగు మత్తు పదార్థాలు ఎక్కువగా సేవించడం వల్ల వచ్చే సమస్యలు, యువత ఈ మత్తులో మునిగి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని, విద్యార్థులందరూ కూడా డ్రగ్స్ రహిత ఆంధ్ర ప్రదేశ్ గా మన రాష్ట్రాన్ని మార్చడంలో తమ వంతు పాత్ర పోషించాలని కోరారు. గంజాయి వంటివి ఈ కోవలోకి వస్తాయని, వీటిని ఎవరైనా అక్రమ రవాణా చేసినట్లు మీ దృష్టికి వస్తే ఎస్ఈబీ 14500 టోల్ ఫ్రీ నెంబర్కి కాల్ చేసి సమాచారం ఇవ్వాల్సిందిగా సూచించారు. అనంతరం డ్రగ్స్ రహిత ఆంధ్ర ప్రదేశ్ పోస్టర్లను విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఇంక్లూజివ్ క్లబ్ ఎన్ఎస్ఎస్ పీఓ బి.సంధ్యారాణి, ఎన్ఎస్ఎస్ వలి ఖాన్, ఎన్సీసీ కేర్ టేకర్ భాస్కర్, వాసుదేవరావు, ఈరన్న, ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

బాలికల విద్యకు పూలే స్ఫూర్తి

విశాలాంధ్ర - భామిని : బాల బాలికల విద్య కి సావిత్రి భాయి పూలే ఆదర్శ ప్రాయమని ఎం.పి.పి తోట శాంతి కుమారి అన్నారు.ఈ మేరకు మంగళవారం కాట్రగాడ పాటశాల అవరణంలో మహిళా తొలి ఉపాధ్యాయిని - సంఘ సంస్కర్త సావిత్రి భాయి పూలే జయంతి సంధృముగా ఆమె చిత్ర పటానికి పూల మాలలు నివాళుర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికల విద్యకు , మహిళలకు ప్రత్యేక కళాశాల ఏర్పాటుతోపాటు మహిళ విద్య కు ఆమె స్ఫూర్తి దాయకమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైస్సార్సీపీ పార్టీ కన్వీనర్ తోట.సింహాచలం, ఎ.పి.ఓ.టి.ఎ రాష్ట్ర అధ్యక్షులు విశ్వనాథ బరోడా,పి.అర్.టి యు రాష్ట్ర కౌన్సిలర్ మీసాల ప్రఫుల్ కుమార్, కే.జి.బి.వి ప్రత్యేకాధికారి బి శారద, ఉపాధ్యాయులు శ్రీరాములు, జ్యోతి, సుమిత, మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ ధరకు నిత్యవసర సరుకులు అందజేయాలి

విశాలాంధ్ర - సీతంపేట : మండలంలో పేద ప్రజలకు ప్రభుత్వం సబ్సిడీ ధరతో పది రకాల నిత్యవసర సరుకులు అందజేయాలని సిపిఎం పార్టీ నాయకులు సొంబయ్య తెలిపారు. మంగళవారం కార్యాలయంలో తమ సభ్యులతో సమావేశం నిర్వహించి మారుమూల గిరిజన ప్రాంతాల్లో తెల్ల రేషన్ కార్డుదారులకు పది రకాల నిత్యవసర సరుకులు తప్పనిసరిగా అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం తిరుపతిరావు, భాస్కర్ రావు పాల్గొన్నారు.

ఈ నెల 8న గ్రూప్ 1 స్క్రీనింగ్ పరీక్ష : కలెక్టర్ సూర్యకుమారి

విశాలాంధ్ర - విజయనగరం : ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా గ్రూప్ 1 స్క్రీనింగ్ పరీక్షను ఈ నెల 8 న నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి తెలిపారు. ఈ పరీక్షను విజయనగరం పట్టణం లో 13 కేంద్రాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. 8న ఉదయం, మధ్యాహ్నం రెండు పూటలా నిర్వహించే ఈ పరీక్షకు 5530 మంది అభ్యర్థులను కేటాయించినట్లు తెలిపారు. సక్రమ నిర్వహణ కోసం ప్రతి కేంద్రానికి సీనియర్ అధికారులను లైజన్ అధికారులుగా నియమించామని, వీరంతా ఆయా కేంద్రాలను తనిఖీ చేసి పరీక్ష నిర్వహణకు అవసరమగు వసతులు, సౌకర్యాలు సక్రమంగా ఉన్నదీ లేనిదీ నివేదికనివ్వాలన్నారు. ప్రతి రూమ్‌లో సరైన గాలి వెలుతురు ఉండేలా చూడాలన్నారు. సున్నిత ప్రాంతాలను గుర్తించి, కేంద్రం వద్ద 144 సెక్షన్ కు అవసరమగు సిబ్బందిని ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖ ను, రూట్ వారీగా అవసరమైన బస్ లను ఏర్పాటు చేయాలని ఆర్.టి.సి వారికి ఆదేశించారు. సెంటర్‌లో డైరెక్షన్ బోర్డ్ లను ఏర్పాటు చేయాలని చీఫ్ సూపరింటెండెంట్ లకు ఆదేశించారు. నిరంతర విద్యుత్తు, అత్యవసర వైద్యాన్ని అందించే మెడికల్ కాంప్‌ను ఏర్పాటు చేయాలన్నారు. ఈ నెల 6 న ఏపీపీఎస్సీ ప్రతినిధుల సమక్షంలో మరో సమావేశం జరుగుతుందని, ఆ సమావేశంలో అభ్యర్థులకు అవసరమగు సూచనలను వెల్లడిస్తారని అన్నారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ గణపతి రావు, లైజన్ అధికారులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో 150 స్థానాలు టీడీపీ గెలుస్తుంది

విశాలాంధ్ర - గజపతినగరం : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ 150 కి పైగా స్థానాలు సాధించి అత్యధిక మెజార్టీతో చంద్రబాబు నాయకత్వములో ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ఎన్నికల్లో వైకాపాకు 151 స్థానాలు దక్కగా టిడిపికి 23 స్థానాలు దక్కాయని రేపటి ఎన్నికల్లో అట్నుంచి ఇటుగా ఫలితాలు వస్తాయని ఇందులో ఏమాత్రం అనుమానం లేదని చెప్పారు. జగన్ నాయకత్వాన రాష్ట్రంలో పోలీసు రౌడీ రాజ్యం నడుస్తుందని విమర్శించారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో నైనా అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం పరిపాలన సాగుతుందని కానీ మన రాష్ట్రంలో మాత్రం రాజారెడ్డి ఫ్యాక్షన్ పాలన సాగుతుందంటూ తీవ్రంగా విమర్శించారు. చంద్రబాబు పర్యటనలకు సభలకు వచ్చే అనూహ్యమైన జనాన్ని చూసి వైకాపా నేతలు కు ముచ్చమటలు పడుతున్నాయని ఆయన అన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు మిత్తి రెడ్డి వెంకటరమణ లంక సత్యనారాయణ లంక చిన్నం నాయుడు శ్రీనివాసరావు పాల్గొన్నారు

విధుల్లో నిర్లక్ష్యం వహించిన వారికి జీతం కట్

విశాలాంధ్ర - బొబ్బిలి : పట్టణంలో చిత్తు కాగితాలు ఏరుకునే వారి ఆధార్ కార్డులను సేకరించి వారి పేరిట ఒక సొసైటీ ఏర్పాటు చేయడానికి సంబంధిత ము న్సిపల్ సిబ్బంది చర్యలు చేపట్టాలని మునిసిపల్ కమిషనర్ యస్. శ్రీనివాసరావు సంబంధిత సిబ్బందిని ఆదే శించారు. మంగళవారం మున్సిపల్ కమిషనర్ క్షేత్ర స్థాయి పరిశీలనలో భాగంగా శానిటరీ ఇన్స్పెక్టర్, పర్యావరణ ఇంజనీరు మరియు వార్డు శానిటేషన్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీ లతో కోటి చెరువు గట్టు, ఎలక్ట్రికల్ ఆఫీస్ రోడ్డు, పూల్ బాగ్ మరియు ఎరుకల వీధి ఏరియాలలో పర్యటించారు. ఎలక్ట్రికల్ ఆఫీస్ వద్ద పైపులైను లీకై రోడ్డు పైన మీరు పోవటం గమనించి వెంటనే మరమ్మతులు చేపట్టవలసిందిగా అసిస్టెంట్ ఇంజనీర్ కి ఆదేశించారు, పూల్ బాగ్ మరియు కొత్త ఏరుకుల వీధి ఏరియాలలో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండటంతో ఇదివరకే పరుమార్లు హెచ్చరించినను ఎటువంటి చర్యలు తీసుకొనటువంటి పూల్ బాగ్ మరియు కుమ్మరి వీధి సచివాలయాల వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలకు వారం రోజులపాటు జీతం నిలుపుదల చేయాలని ఆదేశించారు, పర్యవేక్షణ లోపించినందున శానిటరీ ఇన్స్పెక్టర్ మరియు పర్యావరణ ఇంజనీర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేయవలసిందిగా ఆదేశించారు. తదుపరి గొల్లపల్లి బైపాస్ రోడ్ లో చెత్తల నుండి స్క్రాప్ ఏరుకునే రాకగ్ పికర్ను గుర్తించి ఇంకా పట్టణ పరిధిలో ఎంతమంది ఇలా చెత్తల నుండి స్క్రాప్ ఏరుకునే వారు ఉన్నారో తెలుసుకొని వారి అందరి ఆధార్ కార్డులను సేకరించి వారికి ఒక సొసైటీగా ఏర్పాటు చేస్తామని తెలియజేశారు.

ఎంపీపీ సురేష్ ముఖర్జీ చేతుల మీదుగా పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర - వంగర : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం నూతన ఏడాదిలో పెంచిన ఫించన్ సొమ్ము .2,750లను లబ్ధిదారులకు అందచేసిన వంగర ఎంపీపీ ఉత్తరావల్లి .సురేష్ ముఖర్జీ, మద్దివలస సర్పంచ్ ఉత్తరవల్లి గణేష్ బెనర్జీ చేతుల మీదుగా మంగళవారం మద్దివలస గ్రామపంచాయతీ పరిధిలోని సచివాలయంలో అందజేశారు. అలాగే వివిఆర్ పేటలో ఆ గ్రామ పెద్ద ఎం గంగారావు చేతుల మీదుగా, అలాగే మరువాడ సర్పంచ్ తాతబాబు చేతుల మీదుగా, రుషింగి సర్పంచ్ ఎలకల భాగ్యలక్ష్మి చేతుల మీదుగా, కొప్పరవలస సర్పంచ్ సాధెం. లలిత చేతుల మీదుగా పెంచిన పింఛన్లను అందజేశారు. అనంతరం ఆయా గ్రామాల్లో లబ్ధిదారు ఉద్దేశించి మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదల కోసం అనేక సంక్షేమ ఫలాలు అందించడంతోపాటు, లబ్ధిదారులకు ఇచ్చిన మాట ప్రకారం పెంచిన పింఛన్ ఇచ్చిన ఘనత ఆయనకే దక్కునుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయాల సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

మహిళా లోకానికి దిక్సూచి సావిత్రిబాయి పూలే : రాష్ట్ర విద్యాశాఖా మంత్రి బొత్స

విశాలాంధ్ర - విజయనగరం : సుమారు 200 ఏళ్ల క్రితమే స్త్రీ విద్యకోసం కృషి చేసిన సావిత్రి బాయి పూలే, మహిళా లోకానికి దిక్సూచి వంటివారని, రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ కొనియాడారు. కలెక్టరేట్ సమీపంలోని మహాత్మా జ్యోతిభా పూలే విగ్రహం ప్రక్కన ఏర్పాటు చేసిన సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని మంగళవారం ఘనంగా ఆవిష్క రించారు. వాటర్ ఫౌంటెన్‌ను ప్రారంభించారు. సుమారు రూ.43.75 లక్షల ఖర్చుతో మున్సిపల్ కార్పొరేషన్ ఈ కూడలిని అభివృద్ధి చేసి సుందరంగా తీర్చిదిద్దింది. ఈ సందర్భంగా మంత్రి బొత్స మాట్లాడుతూ, మహాత్మా జ్యోతిభా పూలే, అతని భార్య సావిత్రిబాయి పూలే గొప్ప సంఘ సంస్కర్తలుగా కొనియాడారు. మహిళలకు విద్య చెప్పించాలన్న గొప్ప ఆశయంతో, జ్యోతిభా పూలే తన భార్యను ఆనాడే, దేశంలోనే మొట్టమొదటి ఉపాధ్యాయురాలిగా తీర్చి దిద్దారని అన్నారు. 200 ఏళ్ల క్రితమే మహిళల్లో చైతన్యం నింపేందుకు సావిత్రిబాయి కృషి చేశారన్నారు. ఇప్పటికీ కొన్ని దేశాల్లో తాలిబాన్లు స్త్రీవిద్యను వ్యతిరేకిస్తున్నారని, కానీ ఆనాడే మహిళలను అక్షరాస్యులను చేసి, సమాజ సంస్కరణను సావిత్రిబాయి పాటుపడ్డారని చెప్పారు. బిసి గర్వంగా తలెత్తుకొని తిరిగేలా, పూలే దంపతుల కీర్తి శాశ్వతంగా నిలిచి ఉంటుందన్నారు. పూలే దంపతుల సామాజిక సేవ, సేవాతత్పరత ప్రతీఒక్కరికీ ఆదర్శం కావాలని పిలుపు నిచ్చారు. వారిని స్ఫూర్తిగా తీసుకున్న భారతరత్న బాబా సాహెబ్ అంబేద్కర్, సమసమాజం కోసం పాటుపడ్డారని చెప్పారు. కోలగట్ల వీరభద్రస్వామి అంకిత భావం, చిత్తశుద్ధితో, విజయనగరం పట్టణం అభివృద్ధిలో దూసుకుపోతోందని అభినందించారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ, బిసి సంఘాల విజ్ఞప్తి మేరకు జ్యోతిభా పూలే విగ్రహం ప్రక్కనే, సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు తన జీవితాన్ని అంకితం చేసిన సావిత్రిబాయి విగ్రహాన్ని ఏర్పాటు చేసినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో జెడ్పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్లు ఇసరపు రేవతీదేవి, కోలగట్ల శ్రావణి, డిసిసిబి ఛైర్మన్ వేచలపు చినరామునాయుడు, మాజీ ఎంఎల్‌సి గాదె శ్రీనువాసుల నాయుడు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎస్‌వివి రాజేష్, ముద్దాడ మధు, ఆశపు వేణు, సూర్య నారాయణరాజు తదితర నాయకులు, 35 బిసి సంఘాల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

బొబ్బిలి : సావిత్రి బాయి పూలే స్ఫూర్తితో మతోన్మాదానికి వ్యతిరేకంగా భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ విద్యార్థి సంఘం అఖిల భారత విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్ధం కావాలని అఖిల భారత విద్యార్థి సమైక్య జిల్లా కార్యదర్శి నాగభూషణం, సహాయ కార్యదర్శి రవి కుమార్ లు పిలుపునిచ్చారు.చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని ఉపాధ్యాయ దినోత్సవంగా జరపాలని వారు డిమాండ్ చేశారు. సావిత్రి బాయి పూలే 192వ జయంతి సందర్భంగా ఎస్ ఎస్ ఎస్ డిగ్రీ కాలేజ్ వద్ద అఖిల భారత విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ నాయకులు వికాస్, సాయి,హరి కృష్ణ, పవన్, శ్రీధర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

శృంగవరపుకోట : ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళ వారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రను నాటక రూపంలో విద్యార్థులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం లక్ష్మి, ఉపాధ్యాయులు బీ.జయ, డి శ్రావణి, లావణ్య, లక్ష్మి, సకీనా బి, శాంత కుమారి, అనంతలక్ష్మి , శ్రీదేవి, అప్పాయమ్మ, సూర్యకుమారి, రూప, అఖిలారాణి, ఉమా, దేవుడమ్మ, ఉమామహేశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు



గజపతినగరం : మండలంలోని మరుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో మంగళవారం సిఐటియు, ఐద్వా ఆధ్వర్యంలో 192 వ సావిత్రిబాయి పూలే జయంతి సభ జరిగింది. ముందుగా సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ సాయి కృష్ణారెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే జీవితం స్ఫూర్తిదాయకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో శ్రీనివాస్ సిఐటియు నాయకులు లక్ష్మి రమణమ్మ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

తెర్లాం : మండలం లో మంగళవారం నందిగాం జెడ్పీ హెచ్ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు కోట శ్రీధర్ రావు చే పిఆర్టి యు క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం అయింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మత్స అప్పారావు, ఎల్‌బివి రాములు, సీనియర్ కార్యకర్త మరడాన వెంకట నాయుడు మరియు ఉపాధ్యాయ, ఉపాధ్యాయిని లు పాల్గొన్నారు.

సీతానగరం : మండలంలోని పలు జిల్లా రిషత్ ఉన్నత పాటశాలలోను, ప్రైవేట్ పాం ˇశాలల్లో సావిత్రిభాయి పూలే జయంతి సంధృముగా జాతీయ మహిళ ఉపాద్యయ దినోత్సవ వేడుకలు నిర్వహించామని మండల విద్యాశాఖాధికారి సూరి దేముడు తెలిపారు. ఆమెకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆమె సేవలను స్మరించుకోవడం గమనార్హం. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ ఎం ఇల్లా ప్రసన్న లక్ష్మి, సుభద్ర ,రేణుకదేవి తదితర మహిళా ఉపాద్యాయులకు సన్మానం చేశారు.

విజయనగరం టౌన్ : సావిత్రి భాయ్ పూలే 191వ జయంతి వేడుకలు శాంతినగర్ ప్రాథమిక పాఠశాల లో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు ఆమెకు ఘనంగా నివాళులు అర్పించారు.. ప్రధాన ఉపాధ్యాయురాలు ఆచంట మణి సావిత్రి భాయి పూలే జీవిత విశేషాలు విద్యార్థుల కు తెలియచేస్తు సావిత్రిబాయి ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అని పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి అన్నారు . ఆమె తన భర్తకు తోడునీడగా నడవడం మాత్రమే కాక, అవరోధాలను అధిగమిస్తూ గొప్ప సృజనశీలిగ 19వ శతాబ్దంలో ఆమె సాగించిన కృషి ముందు కులం, వర్గం, లింగవివక్ష వంటి శక్తులన్నీ తలవంచక తప్పలేదు అని విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ అనేక ఉద్యమాలునడిపార అన్నారు. ఈ కార్యక్రమంలో సహ ఉపాధ్యాయురాలు సత్యవతి, విద్యార్థుల తల్లి తండ్రులు ఆయా నసీమ పాల్గొన్నారు.

విజయనగరం టౌన్ : సావిత్రి బాయి పూలే 191వ జయంతి సందర్భంగా జనసేన ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక జి.ఎస్.ఆర్ కాంప్లెక్స్ లో గురాన అయ్యలు కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రి బాయి పూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గురాన అయ్యలు మాట్లాడుతూ మహిళల కోసం సావిత్రిబాయి చేసిన సేవలను కొని యాడారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ఆదాడ మోహనరావు, వంక నర్సింగరావు, వజ్రపు నవీన్ కుమార్ , మేడేపల్లి పవన్ కుమార్, గొల్లపల్లి మహేష్, వసుమర్తి అభిలాష్, కంకిపాటి రాజు, ఏంటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం టౌన్ : జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో మంగలవారం సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమం జరిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు గదుల వెంకట్రావు మాట్లాడుతూ సమ సమాజ స్థాపన కోసం నిరంతరం పోరాటం చేసిన యోధురాలు అని అన్నారు. విద్యావ్యాప్తి కోసం, మహిళా వికాసం కోసం, కుల వివక్షత కోసం నిరంతరం పోరాటం చేసిన సావిత్రిబాయి పూలే సమాజానికి ఆదర్శ మహిళని కొనియాడారు. అనాధల కోసం, అభాగ్యుల కోసం, అన్నార్తుల కోసం శరణాలయాలు ఏర్పాటు చేసి ఆదుకున్న పుణ్యమూర్తి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. వితంతుల మహిళల కోసం, ప్లేగు వ్యాధి రోగులు కోసం సేవ చేసారని అన్నారు. ప్లేగు వ్యాధి సోకి మరణం చెందిన అమరరాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి అప్పారావు, చోడి ఆదినారాయణ, ఉపాధ్యక్షులు రామేశ్వర్ రామారావు, మలిచర్ల దుర్గారావు, కార్యదర్శి ఎస్ఎస్ రెడ్డి గారు, కిల్లంపల్లి ఆచారి గారు, యువత నాయకులు పట్నాల వెంకటేష్ గారు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

శృంగవరపుకోట : మహిళా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలను సంతగయిరమ్మపేటలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు కె.బంగారు నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిధిగా ఈఓపీఆర్డీ శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాటి కాలంలో దేశంలో బాలికల విద్యపై ఉన్న నిషేధాన్ని సైతం ఎదిరించి భర్త అయిన జ్యోతిరావు పూలే సహకారంతో చదువుకొని, ఉపాధ్యాయ వృత్తిని స్వీకరించి దేశంలో తొలి ఉపాధ్యాయినిగా గుర్తింపు తెచ్చుకొని, ఈరోజు వేల కొద్దీ మహిళలు ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నారని, పిల్లలు ఆమెను స్ఫూర్తిగా భావించి బాగా చదువుకోవాలని సూచించారు. అనంతరం పాఠశాల లో పనిచేస్తున్న ఉపాధ్యాయణులు సి.హెచ్.రమాదేవి, వై.లీల సన్మానం చేశారు. ఈ కార్యాక్రమంలో సర్పంచి గోగాడ కళావతి, ఉపాధ్యాయులు సి.హెచ్ లక్ష్మణ, ఎన్.ఈశ్వర రావు, జి.వెంకట రావు, గ్రామపెద్ద గోగాడ ఈశ్వర రావు, క్షేత్ర సహాయకులు జి.ఈశ్వర రావు పాల్గొన్నారు.

పార్వతీపురం రూరల్ : పార్వతీపురం పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సావిత్రిబాయి పూలే 192 వ జయంతిని ఘనంగా నిర్వహించారు ఆమె ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు ఆమె సేవలన్ను కొనియాడారు. ఇందు లో జిల్లా అధ్యక్షులు శివప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు బోండపల్లి వెంకటరమణ, జాయింట్ సెక్రెటరీ శ్యాంప్రసాద్, మరియు సభ్యులు అలజంగి శంకర్ రావు , కోడూరు దుర్గారావు, వేణు, శంకరు, శివన్నారాయణ, రామారావు హాజరయ్యారు.

వేపాడ : భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసి మహిళలకే ఆదర్శమూర్తిగా సావిత్రిబాయి పూలే నిలిచారని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రావాడ ఈశ్వరరావు అన్నారు. మండల కేంద్రమైన వేపాడ శివారు బక్కు నాయుడుపేటలో గల ఆదర్శ పాఠశాలలో మంగళవారం మహిళ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి ప్రిన్సిపాల్ ఉపాధ్యాయినిలు బోధనేతర సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న మహా మహిళా ఉపాధ్యాయునిలను పూల మొక్కలతో సత్కరించారు.